ఓదెల : వడ్ల బస్తాల చుట్టూ చేరని వర్షపు నీరు

పెద్దపల్లి: వడ్ల కుప్పపై టార్పాలిన్ కప్పుతున్న మార్కెట్ కమిటీ కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్

సుల్తానాబాద్ : వ్యవసాయ మార్కెట్లో వరదలో కొట్టుకుపోతున్న వడ్లు

అకాల వర్షం.. అన్నదాత ఆగం

పెద్దపల్లి, మే7: అకాల వర్షం అన్నదాతను ఆగం జేసిందిజ ఆరుగాలం కష్ట పడి పండించిన పంట అమ్ముకొనే సమయంలో చెడుగొట్టు వాన రైతన్న కంటనీరు పెట్టించింది. కొనుగోలు కేంద్రాల్లో పోసిన వడ్లు కండ్ల ముందే కొట్టుకుతుననా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి రైతులది.

జిల్లాలో మంగళవారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం వేళలో పెద్దపల్లిలో కురిసిన భారీ వర్షానికి వ్యవసాయ మార్కెట్ యార్డులోని వడ్లు తడిసి కొట్టుకపోయాయి. ధాన్యం కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడ్డారు. ఆరబోసిన వడ్లను కుప్పచేసి, దానిపై టార్పాలిన్ కవర్లు కప్పారు.గాలికి కవర్ కొట్టుకపోకుండా బండరాళ్లు బరువు వేశారు. కండ్ల ముందు వాన నీటిలో వడ్లు కొట్టుకుపోతుండడంతో ఆవేదన చెందారు.

పెద్దపల్లిలో రాళ్ల వాన..

జిల్లా కేంద్రంలో రాళ్ల వాన కురిసింది. ఎల్లమ్మ గుండం చెరువు ఏరియాలో రాళ్ల వానపడింది. దాదాపు గంట సమయంలో 5.2 సెం.మీ వర్షపాతం నమోదైంది. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించించా లని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కొనుగోలులో జాప్యం...

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో వడ్ల కొలుగోలు ప్రక్రియ సక్రమంగా లేకపోడంతో

కాల్వశ్రీరాంపూర్ : ధాన్యం కుప్పలపై పరదాలు కప్పుతున్న రైతులు

నష్టం వాటిల్లిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం కుప్పలు తడిసిపోతుండడంతో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్, మార్కెట్ సిబ్బందితో కలిసి వడ్ల కుప్పలపై టార్పాలిన్ కవర్లు కంపారు.

పెద్దపల్లి రూరల్, మే 7: నిట్టూరులో విద్యుత్ లైన్‌పై తాడిచెట్టు విరిగి పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పినట్లయింది. శ్మశానవాటిక రేకుల షెడ్డుపై కప్పు లేచి దారిలో పడిపోయింది. పెద్దకల్వలలోగాలి దుమారానికి ధాన్యం కుప్పలపై ఉన్న టార్పాలిన్ కవర్లు గాలిపటాల్లా లేచిపోయాయి.

వరదకు కొట్టుకు పోయిన వడ్లు..

ధర్మారం,మే7: మండలంలో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు విడుతల్లో వర్షం కురిసింది. ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్షానికి ధాన్యం కొట్టుకు పోయింది. నంది మేడారం గ్రామానికి చెందిన ధనిశెట్టి లచ్చయ్య, ధర్మారానికి చెందిన తోట అశోక్, గుమ్ముల సతీశ్ తదితర రైతుల ధాన్యం వరదకు కొట్టుకు పోయింది. దేవి గోవర్ధన్ ధాన్యం కుప్పలోకి వరద నీరు చేరి నష్టం వాటిల్లింది.వరదకు కొట్టుకు పోతున్న వడ్లను కుప్పగా పోసే ప్రయత్నం చేస్తున్న సమయంలోనే మళ్లీ వర్షం రావటంతో ధాన్యం కొట్టుకు పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం మొలకెత్తే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మారం వారసంతలో వస్త్ర వ్యాపారుల బట్టలు తడిసి నష్టం వాటిల్లింది.

- **గాలి దుమారం.. భారీ వర్షం**
- **కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లు.. నేలరాలిన మామిడి కాయలు**

కాల్వశ్రీరాంపూర్‌లో

కాల్వశ్రీరాంపూర్, మే7 : మండలంలో సెర్ప్, సహకార సం ఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు నిల్వ ఉన్నాయి. భారీ వర్షానికి వడ్లు నీటికి కొట్టుకుపోయాయి. అధికారులు స్పందించి సకాలంలో తూకం వేయించాలని రైతులు కోరుతున్నారు.

భారీ వర్షం

జూలపల్లి, మే 7 : మండలంలో అకాల వర్షం కురిసింది. దాదాపు అరగంట సేపు ఉరుములు, మెరుపుల గాలి వాన ధాటికి చెట్లు విరిగిపోయాయి. పలు చోట్ల ఇనుప రేకులు లేచిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లోని వడ్లు వరదకు కొట్టుకు పోయా యి. వర్షం నుంచి ధాన్యం కాపాడుకోడానికి రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. వేసవిలో ఎండ తీవ్రతను తట్టుకోలేకపోతున్న ప్రజలకు కొంత ఊరటనిచ్చినట్లయ్యింది.

సుల్తానాబాద్ మే 7: ఒక్కసారిగా భారీ వర్షం రావడంతో రైతులు ధాన్యం కాపాడుకోవడానికి అవస్థలు పడ్డారు. వడ్లు నీళ్లలో కొట్టుకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు.

నేలరాలిన మామిడి..

ఓదెల, మే 7: భారీ వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లోని వడ్లు కొట్టుకుపోయాయి. కొలనూర్ గ్రామంలో జక్కుల రాజయ్యకు చెందిన ఇంటి పైకప్పు రేకులు ఈదురుగాలులతో లేచిపోయాయి. పలు గ్రామాల్లోని మామిడితోటల్లో కాయలు నేలరాలాయి. కొలనూర్‌లో కరంట్ స్తంభం విరిగిపోగా, ట్రాన్స్ కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించారు. కొమిరె లో వారం క్రితం తూకం వేసిన ధాన్యం తరలించకపోవడంతో ఆకాల వర్షానికి బస్తాల్లోకి నీరు చేరింది. కమ్మగాని రాములు, నాగపూరి మోహన్, ముత్యాల రవి, నాగపూరి కనకయ్య వడ్లు తడిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

తోటల్లో రాలిన మామిడి కాయలు..

మంథని, మే 7: మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలో స్వల్పంగా వర్షం కురిసింది. ఆయా గ్రామాల్లోని ధాన్యం కుప్పలు, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కుప్పలు స్వల్పంగా తడిసిపోయాయి. గాలి దుమారంతో పలు గ్రామాల్లోని తోటల్లో మామిడి కాయలు సైతం రాలి కింద పడిపోయాయి. దీంతో రైతులకు స్వల్పంగా నష్టం వాటిల్లింది.

ముత్తారం, మే 7: అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని వడ్లు తడిసిపోయాయి. సెంటర్లల్లో వడ్లపైన కప్పడానికి టార్పాలిన్లు అందుబాటులో లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముత్తారం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో కంప్యూటర్ కాంటాలు, తుర్పారా పట్టే మోటార్ వర్షానికి తడిసిపోయింది.

ఈవీఎంల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

పెద్దపల్లి, మే7: ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వ్ ఈవీఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవీఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్‌కు కేటాయించిన ఈవీఎంలలో కొన్ని రిపేర్‌లో ఉండడంతో రిజర్వ్‌లను తీసుకొని పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 125 శాతం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అందుబాటులో ఉంచామని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రస్తుతం 121 శాతం మాత్రమే ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఈడీఎం కవిత, కలెక్టరేట్ సిబ్బంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ఉల్లాసంగా నీతి కథలు వినండి

పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, మే7: వేసవిలో పిల్లలు ఉల్లాసంగా గడిపేందుకు రూమ్ టూ రీడ్ సంస్థ ప్రతి రోజూ ఒక కొత్త కథ ఆడియో రూపంలో అందిస్తుందని, వాటిని పిల్లలు వినాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. మంచి నీతి కథలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతాయన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని క్యాంప్ కార్యాలయంలోని తన చాంబర్‌లో రూమ్ టూ రీడ్ ఉల్లాస సమయం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో పిల్లలకు లెర్నింగ్ గ్యాప్ రాకుండా ఉండటం కోసం రూమ్ టూ రీడ్ సంస్థ ఐవీఆర్ఎస్‌ను వినియోగించుకొని ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసి, ఇందులో పిల్లలకు ప్రతిరోజు ఉల్లాసవంతమైన కొత్త, కొత్త కథలు ఆడియో రూపంలో ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. రూమ్ టూ రీడ్ ద్వారా పిల్లలు కొత్త, కొత్త కథలను వినాలని అనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 040-4520-9722 కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈవో డీ మాధవి, రీడ్ టూ రూమ్ సంస్థ రాష్ట్ర హెడ్ నరసింహాచారి, పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, సంస్థ రాష్ట్ర ప్రతినిధులు తేజస్వి, మధు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలుపై కాంగ్రెస్‌ను నిలదీయాలె

కాల్వశ్రీరాంపూర్ : మాట్లాడుతున్న దాసరి మనోహర్ రెడ్డి

ముత్తారం: మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

ముత్తారం, మే 7: సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా వాయిదాలు వేస్తున్న కాంగ్రెస్ నేతలను నిలదీయాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మండలంలోని మైదబండలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆగస్టు 15కి వాయిదా వేశారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని కోరారు. మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మాజీ సర్పంచ్ లు నూనె కుమార్, ఎర్రం శారద సదానందం, మహిళ మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, గ్రామశాఖ అధ్యక్షుడు జంగ వెంకట్ రెడ్డి నాయకులు బియ్యని రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

కాల్వశ్రీరాంపూర్, మే7: కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే గోస పడక తప్పదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా కాల్వశ్రీరాంపూర్, మల్యాల, పెగడపల్లిలో మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఈజీఎస్ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత తొలి తెలంగాణ సీఎం కేసీఆర్‌దేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ లోకసభ అభ్యర్థి కొప్పు ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ నూనేటి సంపత్, మండల అధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, యూత్ అధ్యక్షుడు నూనేటి కు మార్, నాయకులు నిదానపురం దేవయ్య, మాదాసి రాంచంద్రం, కొట్టె రవీందర్, నరెడ్ల సదానందం, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, శిలారపు మల్లయ్య, బోయిని సదానందం, జక్కె రవీందర్, పడాల కుమారస్వామి, ఎరబాటి రవి, సారంగపాణి, కనుకయ్య, కూకట్ల నవీన్, సుఖేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మారం,మే7: మల్లాపూర్,లంబాడి తండా(బీ),గోపాల్‌రావుపేటలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఉపాధి కూలీలకు కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి,బంజేరుపల్లి ఎంపీటీసీ భూక్య సరిత–రాజు నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మిట్ట తిరుపతి, మాజీ సర్పంచులు కారుపాకల రాజయ్య,జనగామ అంజయ్య,పార్టి మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్,ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్,పార్టి అనుబంధ మండలాధ్యక్షులు మంద శ్రీనివాస్,అజ్మీరా మల్లేశం, భారతి స్వామి, నాయకులు ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు,గంధం రవీందర్, గడ్డం శ్రీనివాస్,గంధం అశోక్, సంకసాని సతీశ్ రెడ్డి,పంజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

సుల్తానాబాద్ రూరల్, మే 7: తొగ్గరాయిలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో గర్రెపల్లి విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, శంకర్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, మనోజ్‌గౌడ్, రాజమల్లయ్య, ఆంజనేయులు, తిరుపతి, మండల నాయకులతో పాటు కార్యకర్తలు ఉన్నారు.

ఇగురం తెలిసిన సీఎం కేసీఆర్‌కే మా ఓటు

కోల్‌సిటీ, మే 7: 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ ఆధ్వర్యంలో పైవింక్లయిన్ ఏరియాలో గడప గడపకూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఆరె కులస్తుల మద్దతు

గోదావరిఖని, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు జిల్లా ఆరె కులస్తుల సంఘం అండగా నిలిచింది. ఆరె కులస్తుల సంఘం బాధ్యులు కొప్పుల ఈశ్వర్‌కు మద్దతు పత్రం అందించారు. అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ ప్రతి కులానికి ఆత్మగౌరవ భవనాలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఆరె కులస్తుల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఉన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, ఏప్రిల్ 7 : వెంకట్రావ్‌పల్లి, వడ్కాపూర్ గ్రామాల్లో పెద్దపల్లి ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ కట్టబెట్టాలని తెలిపారు. ఇక్కడ వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, నాయకులు కన్నం రమేశ్, అడప లక్ష్మణ్, రేశవేని మల్లయ్య, దుగ్యాల వెంకట్రావ్, బడుగు ఈశ్వర్, మచ్చ యాదగిరి, కొమ్ము ప్రసాద్, బడుగు రమేశ్, రేశవేని సతీశ్, కటికరెడ్డి తిరుపతి పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ ను గెలిపించుకోవాలె

రామగిరి, మే 7 : బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఎంపీగా గెలిపించుకోవాలని బీఆర్ మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్, కమాన్‌పూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ అన్నారు. కల్వచర్లలో ఉపాధి హామీ కూలీలను కలిసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మ్యాదరవేన కుమార్ యాదవ్, కాపురబోయిన భాస్కర్, పుల్లెల కిరణ్, కొలిపాక సత్యనారాయణ, జపతి శేఖర్, మోహన్ గౌడ్,దామెరా శ్రీను, పోచం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ బాలాజీరావు

కోల్‌సిటీ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆరు గ్యారంటీలంటూ మోసం చేసిన్రు..

- **పథకాల అమలుకు వాయిదాలు**
- **బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

ఫర్టిలైజర్‌సిటీ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

కమాన్‌పూర్/రామగిరి, మే 7:అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారటీలంటూ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి.. పథకాలు పూర్తిగా అమలు చేయకుండా వాయిదాలు వేస్తున్నదని విమర్శించారు. కమాన్‌పూర్, సెంటినరీకాలనీలో మంగళవారం రాత్రి జడ్పీ చైర్మన్ పుట్ట మధూ కర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడారు. కాంగ్రెస్ ఇస్తామన్న పథకాలు దేవుడెరుగు.. కనీసం కేసీఆర్ ఇచ్చిన పథకాలను కూడా ఇవ్వకుండా బంద్ చేసి అందరి నోట్లో మట్టి కొడుతున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు దళితబంధు డబ్బు లు కూడా విడుదల చేస్తే సీఎం రేవంత్ రెడ్డి వాటిని వెనక్కి తీసుకున్నాడని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు చేయాలని కోరితే దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాలంటే అనుభవం లేనీ, ప్రజాసంక్షేమం ఎరుగని ఓ ఆగర్భ శ్రీమంతుడికి, సామాన్యుడికి మధ్య జరిగే ఈ ఎన్నికల్లో మీ బిడ్డగా నన్ను ఆదరించి గెలిపిస్తే మీ కళ్లెదుట ఉంటూ అన్నింటి కోసం ముందుండి పోరాడుతానని అన్నారు.

ఈశ్వర్ గెలిస్తేనే మనకు బలం..:
పుట్ట మధు, జడ్పీ చైర్మన్

నియోజక వర్గంలో పార్టీ కార్యకర్తలపై దాడులకు తెగించే దాకా కాంగ్రెస్ వాళ్లు వచ్చారని, అబద్ధాలతో గద్దెనెక్కి సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ప్రజలను ఆగం పట్టిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తేనే మనకు బలం, బలగం ఉంటుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నయవంచన పాలనను ఎండగడుతూ ప్రజలకు అండదండగా నిలుస్తాడన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకేసి రవీందర్, జడ్పీటీసీ మ్యాదరవేన శారదాకుమార్ యాదవ్,ఎంపీపీ రాచకొండ లక్ష్మీ, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,టీజీకేఎస్ నాయకుడు మిర్యాల రాజిరెడ్డి బీఆర్ఎస్ మంథని ఇంచార్జీ రమణరావు, మాజీ జడ్పీటీసీ సంపత్ మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి, నాయకులు ఆసం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను రోడ్డున పడేసిన కాంగ్రెస్

గోదావరిఖని, మే 7:కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాలతో ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లు చేపట్టిన నిరసన దీక్షకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి మద్దతు తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు వీధి పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల దీక్షకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

ఫర్టిలైజర్‌సిటీ, మే 7: న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పరాయి వ్యక్తుల చేతిలోకి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర చిరస్మరణీయమన్నారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, బార్ అసోసియేషన్ బాధ్యులు తౌటం సతీశ్, రాంటెంకి శ్రీనివాస్, పులిపాక ప్రవీణ్, గోశిక ప్రకాశ్, సీనియర్ న్యాయవాదులు నడిపెల్లి కిషన్‌రావు, సంజయ్‌కుమార్, శైలజ, మురళీధర్‌రావు, ఉన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KARIMNAGAR
I.A. NO. 46 of 2024
in
ABR No. M/KA16 of 2024

Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
BHAVAANI AGENCIES & Others ...Opponents

NOTICE

To:
O-2 PENDYALA RAVI KUMAR, S/o. MARAIAH, R/o. H.No. 18-2-8/2, Addaguntapalli, Godavarikhani, Peddapalli Dist.

You are hereby informed that in the ABR No. M/KA16 of 2024 in I.A.No. 46 of 2024 a orders before judgement has been passed against you restraining the alienation of property i.e. Registration District Karimnagar, Sub-Registration District Ramagundam, Mandal: Ramagundam, Ramagundam Municipal Corporation Code No. 2007011 Under the Limits of Malkapur Shivar of Shanthi Nagar F.C.I Road, Godavarikhani Locality, Survey No. 116, R.C.C Roof House No. 21-4-73/A, Extent: 160.71 Sq.yds or 134.52 Sq.mtrs, Ground floor Plinth area 648.12 Sq.ft and First floor Plinth area 648.12 Sq.ft. belongs to Opponent No. 2 for recovery of money, a notice was issued to you which is in same returned to this court. Hence, the above I.A. is posted on 20.05.2024 at 10:30 A.M. for your personal appearance before the Deputy Registrar of Chits, Karimnagar, if you failed to appear before this court case will be decided treating you as ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR
KARIMNAGAR.

ప్రశాంతంగా ప్రవేశపరీక్ష

రామగిరి, మే 7: తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్ష మంగళవారం మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైంది. ఈనెల 11 వరకు జరిగే పరీక్షల్లో మొదటి రోజున రెండు సెషన్స్‌లో విద్యార్థులు పరీక్షలు రాశారు. ఉదయం జరిగిన పరీక్షల్లో 100 మందికి గానూ 91 మంది హాజరు కాగా, మధ్యాహ్నం 100 మందికి 94 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

యైటింక్లయిన్‌కాలనీ, మే 7 : పట్టణంలోని కాకతీయ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగ ళవారం నిర్వహించారు. సింగరేణి కమ్యూనిటీ హాలులో 2002-2003 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. తమకు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కరస్పాం డెంట్ పడాల యాదగిరి, రత్నాకర్, పూర్వ విద్యార్థులు జానుమాల రవికుమార్, నీలం సురేష్, పడాల రాధిక, చిలుముల వెంకటస్వామి, మెడుదల రజిత, యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తో వృద్ధురాలు మృతి

ముత్తారం, మే 7: మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన భోగం హనుమమ్మ (90) వడదెబ్బతో సోమవారం రాత్రి మృతి చెందింది. వృద్ధాప్యంతోపాటు ఎండ తీవ్రత భరిం చలేక అస్వస్థతకు గురై మృతి చెందినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. హనుమమ్మ మృతదేహాన్నిమాజీ జడ్పీటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ నాయకులు పెగడ కుమార్, కసివొజ్జుల శ్రీనివాస్ సందర్శించి నివాళ ఎలర్పించారు. మృతురాలి కుటుంబానికి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు.

యూనివర్సల్ విద్యార్థులకు అభినందనలు

పాలకుర్తి, మే 7: పాలకుర్తి మండలం జీడీనగర్‌లో యూనివర్సల్ పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 10జీపీఏ సాధించడంపై మంగళవారం జిల్లా విద్యాధికారి మాధవి, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ అభినందించారు. పాఠశాలకు చెందిన సిరిచందన, మేరీప్రియ, శివాని, బి. అక్షయ, కె. అక్షయ, శగుప్త, హబీబా, శశిమనికాంత్, సిద్దార్ధ, వినయ్, అనిల్‌కుమార్, రామ్‌చరణ్, అల్మాస్ సంతోష్, మణికంత, అభిలాష్‌లను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, ప్రిన్సిపాల్ అప్జల్ పాల్గొన్నారు..

రేషన్ డీలర్ ఆత్మహత్య

పెద్దపల్లి టౌన్, మే 7: కమాన్‌వాడకు చెందిన రేషన్ డీలర్ పెరుక లింగయ్య(58) మంగళవారం కూనారం క్రాస్ రోడ్ సమీపంలోని చీకురాయి గ్రామ శివారులోని రైల్వే లైన్‌కు గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు మంచిర్యాల రైల్వే ఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సంపత్ తెలిపారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొలనూర్–పెద్దపల్లి రైల్వేస్టేషన్ల మధ్య లింగయ్య మృతదేహన్ని గుర్తించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్

మంథని, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మంథని నియోజకవర్గంలో 1245 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా నమోదు చేసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవడానికి బుధవారం చివరి రోజు కాగా మంథనిలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్‌లో మంథని నియోజకవర్గ మీడియా నోడల్ అధికారి తూము రవీందర్‌తో పాటు పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

విహారయాత్రలో తబితా ఆశ్రమం చిన్నారులు

జ్యోతినగర్(రామగుండం), మే 7: కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సహకారంతో రామగుండంలోని తబితా ఆశ్రమం చిన్నారులు మంగళవారం హైదరాబాద్ విహారయాత్రకు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోలో వండర్ లాకి వెళ్లిన చిన్నారులు రోజంతా సంతోషంగా గడిపారు. స్వయంగా జిల్లా కలెక్టర్ తన సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి విహారయాత్రకు తరలించడం పట్ల చిన్నారులు ఆనందనం వ్యక్తం చేశారు. ఇక్కడ జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు కమలాకర్, జితేందర్, పుష్పాలత, శ్యామల, మమత, తబితా ఆశ్రమం నిర్వాహకులు వీరేంద్ర నాయక్, విమల ఉన్నారు.

బీఆర్ఎస్‌కు మాదిగ శక్తి మద్దతు

పెద్దపల్లి టౌన్/పెద్దపల్లి రూరల్, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు రెండు స్థానాలను కేటాయించిన బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని ప్రకటించారు. ఈ మేరకు నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ఆధ్వర్యంలో కలిసి మద్దతు తెలిపారు.